17 వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,16 జూలై 2024




# వరదలపై అప్రమత్తంగా ఉండాలి

**– ఎంపీడీవో, తహసీల్దార్**

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** రాబోవు వరదల దృష్ట్యా సమీక్షా సమావేశం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక ఎంపీడీఓ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎటపాక ఎంపీడీవో యం.మురళికృష్ణ, ఎటపాక తహసీల్దార్ శేఖర్ పాల్గొని మాట్లాడుతూ వరదలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, గోదావరి వరదలు 38 అడుగులు వస్తే మండలములో 11 గ్రామాలు ముంపునకు గురవుతాయని, 53 అడుగులు వేస్తే 28 గ్రామాలు ముంపునకు గురవుతాయన్నారు. లోతట్టు ప్రాంతాలవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 12 బోట్లు అందుబాటులో ఉన్నాయని, నిత్యావసర సరుకులు ఉన్నాయన్నారు. ఎటపాకలో మూడు కేంద్రాలలో వరద బాధితుల కోసం నిత్య అవసర సరుకులు నిల్వలు ఉంచామన్నారు. వరద ముంపు గ్రామ పంచాయతీలో సహాయ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. సెక్టార్ అధికారిగా తహశీల్దార్, మొబైల్ అధికారిగా ఎంపిడివో, జోనల్ అధికారులుగా ఎంఎవో రాజులు, ఏవో రాబిన్, అర్‌డబ్లూఎస్ ఏఈ సత్యం లను సంప్రదించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 30 ట్రాక్టర్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సమాచారం కొరకు కంట్రోల్ రోమ్ లు ఏర్పాటు చేశామన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**– ఐటీడీఏ గ్రీవెన్స్‌లో నూతన కలెక్టర్ దినేష్ కుమార్**





**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు వివిధ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలు పరిశీలించి, వాటిని సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ ఎయస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులోవివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని 7 మండలాలలోగిరిజనులకు సంబందించి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ వారం సుమారు 300 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారుమూల గ్రామాలకు సంబంధించిన రహదారులు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన సమస్యలు దరఖాస్తులు, భూ సమస్యలు, ఉద్యోగ అవకాశాలపై దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం పంచాయతీ పరిధిలోని సిరిగిందలపాడు ఆయకట్టు ద్వారా పందిరిమామిడి, ఇర్లపల్లి, జాగరంపలిగ్రామాలకు సంబంధించిన గిరిజన రైతులకు 15 వేల ఎకరాలకు సాగునీరు అందించే వారని, అయితే ప్రస్తుతం ఈ ఆయకట్టు పనిచేయడం లేదని, మరమత్తులు చేసి సాగునీరు ఏర్పాటు చేయాలని చవలం బాపన్న దొర, పండా చెల్లన్నదొర, కోసు రాజన్న దొర దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం జిఎం వలస పంచాయతీలోని డోలగండి, నెల్లూరు గ్రామాలకు సంబంధించిన ఏడు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఉత్తలూరు గ్రామములో 5 కిలోమీటర్లకు బీటి రోడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిఎం వలస గ్రామ సచివాలయ భవనం పనులు పూర్తి చేయించాలని జీయం వలస సర్పంచ్ కారం లక్ష్మి,పల్లాల చిన్నారెడ్డి, మట్ల సుగ్గి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని పుల్లంగి సర్పంచ్ వి. జార్జి బాబు దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి గ్రామంలోని శాంతినగర్ కు కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని కనిగిరి దుర్గాప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. గంగవరం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గిరిజన రైతులు సుమారు 500 ఎకరాలకు భూపతిపాలెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని, గంగవరం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 30 బీటి రోడ్ల ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఎండపల్లి గ్రామంలోని త్రాగునీటికి సంబంధించిన వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని కొన్ని పనులు పూర్తికాక మధ్యలో అగిపోయిందని వెంటనే పనులు పూర్తి చేసి త్రాగునీరు ఏర్పాటు చేయాలని తీగల ప్రభ, కోసు బుల్లియమ్మ, సారపు సత్యవేణి దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం గడవకుర్తి పంచాయతీ పరిధిలో దోనెలపాలెం నుండి గొబ్బల వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా బోనంగిపాలెంలో స్కూలు, అంగన్వాడి కేంద్రానికి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ సావిరాల చంద్రుడు దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం దాకోడు పంచాయితీలోని ములక్కాయల భీమవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, దాకోడు గ్రామం నుండి ములక్కాయల భీమవరం వరకు మూడు కిలోమీటర్లకు బి.టి. రోడ్డు ఏర్పాటు చేయాలని పి.మల్లయ్య, యల్. సత్యనారాయణ, తమరాపు భాగ్యలక్ష్మి దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, అంబేద్కర్, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సూర్య కుమారి, దోమ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.శివయ్య, ఎయంఓ సి.శ్రీహరి, జిల్లా అగ్రికల్చరల్ అధికారి నందు, వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, జిసిసి డియం జి.పార్వతీశ్వరరావు, డిఎల్‌పిఓ రఘునందన్, ఎడియం & హెచ్ఓ జి.శిరీష, సర్వే ఇన్స్పెక్టర్ కె.దేవేంద్రుడు, ఇఇ లు సుబ్బయ్య, ఎండి యూసఫ్, జి.డేవిడ్ రాజ్, రవికుమార్, పిహెచ్ఓ చిట్టిబాబు, రాజేంద్ర బాబు, సాయి సతీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలకు ముందుకు రండి

- లబ్ధిదారులకు కమిషనర్ సూచన
- పలుచోట్ల అవగాహనా సదస్సులు
- హాజరైన హౌసింగ్ పిడి, అధికారులు




కాకినాడ, మేజర్ న్యూస్ : కొమరగిరి లేఔట్ లో స్థలాలు పొందిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన తమ వాటా సొమ్మును త్వరగా సమకూర్చుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు కోరారు. కాకినాడలోని 4,5,6 డివిజన్ల గృహనిర్మాణ లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకునే అంశంపై సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి సత్యనారాయణ,ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లేబర్ ఏజెన్సీ ద్వారా గృహ నిర్మాణాలకు రూ. 3 లక్షల నుంచి రూ. 3.20 లక్షల వరకు ఖర్చు కాగలదని గతంలో అంచనా వేశారన్నారు. ఇందులో 1,80,000 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయని, మిగిలిన సొమ్మును లబ్ధిదారులు తమ వాటాగా సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు సొమ్ము సిద్ధం చేస్తే గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయవచ్చునన్నారు. 2025 మార్చి చివరి నాటికల్లా నిర్మాణాలు పూర్తి కాకపోతే కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథక నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుందని, అందువల్ల లబ్ధిదారులు త్వరగా తమ వాటా సొమ్మును సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇచ్చిన మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవచ్చుని ఆయన సూచించారు.గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాల వద్ద మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వమే కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులు ఉత్సాహంగా ముందుకు వస్తే సొంతింటి కల సహకారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో సుమారు 8900 ఇళ్లకు సంబంధించి గృహ నిర్మాణాలు మంజూరయ్యాయని, లబ్ధిదారులు ముందుకు వస్తే ఇవన్నీ త్వరలోనే పూర్తవుతాయన్నారు.సమావేశంలో గృహనిర్మాణ శాఖ డిఈ కే.సత్యనారాయణరెడ్డి, ఆయా డివిజన్లకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు వర్మ, చక్రవర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముత్యాలవారిపాలెం గ్రామంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం ముక్కామల గ్రామ శివారు ముత్యాలవారి పాలెంకి చెందిన మారేళ్ల వెంకటేశ్వరరావు అను అతను ది 13-7-2024 వ తేదీన సాయంత్రం తన ఇంటికి తాళం వేసి తన భార్యతో కలిసి తన పెద్ద కుమారుడు ఇంటికి ఉండ్రాజవరం మండలం కె సావరం గ్రామానికి వెళ్లినట్లు తిరిగి 14-7-2024వ తేదీన మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు చెక్క పెట్టెను పగలగొట్టి అందులో ఉన్న 52 గ్రాముల బంగారపు వస్తువులు మరియు వెండి వస్తువులు మరియు కొంత నగదు దొంగలించుకుని పోయినట్లు ఫిర్యాది అయిన మారేళ్ళ వెంకటేశ్వర రావు రిపోర్టు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెరవలి ఎస్.ఐ ఏజిఎస్ మూర్తి తెలియజేసినారు.బాధితుల ఫిర్యాదు పై వెంటనే స్పందించిన పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి చోరీ జరిగిన ఇంటిని తన సిబ్బందితో కలిసి పరిశీలించి క్లూస్ టీమ్ ను రప్పించి సంఘటనా స్థలంలో వేలిముద్రలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**– అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..**
**– ఈ ఆఫీసు నోడల్ అధికారులు వివరాలు అందచెయ్యాలి**
**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్, డిఆర్ఓ నరసింహులు లతో కలసి ప్రజల నుంచి 121 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు ప్రజల నుండి 121 అర్జీలను స్వీకరిం చడం జరిగిందన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను ఆయా శాఖలకు పరిష్కారం కోసం పంపిన వాటిపై విధమైన చర్యలు తీసుకొన్నారన్నా నివేదిక సమర్పించాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారుల సమస్యలను క్షుణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత కాలవ్యవిధంలోనే నాణ్యమైన విధంగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన ఏఒక్క అర్జీదారుడు తిరిగి అదే అంశంపై మరల దరఖాస్తు చేయని విధంగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతిసోమవారం అందే అర్జీలపై సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటూ ఆవారంలో గానే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పనితీరుల జవాబుదారీతనం, పారదర్శకత ఉండడంలో ప్రతీ ఒక్క కార్యాలయం తప్పకుండా“ఈ ఆఫీస్ “ద్వారాఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని, అందులో భాగంగా నోడల్ అధికారి వివరాలు అందచేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగావ్యవహరించాలనితెలియచేసారు.ఆమేరకు ప్రతీ కార్యాలయం సంబంధిత అధికారి వివరాలు అందచేయాలని పేర్కొన్నారు.

– ప్రజలు అందచేసిన కొన్ని అర్జీలు: బిక్కవోలు మండలం పందలపాక గ్రామానికి చెందిన జి ఎన్ వి రమణ, జి. సీతారామయ్య లు పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలంలో నిర్మించిన రేకుల షెడ్డును తొలగించినట్లు అర్జీలు అందచేసారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారిని విచారణ చేపట్టవలసినదిగా ఆదేశించడం జరిగింది.ధవళేశ్వరం ఎర్రకొండ కు చెందిన తల్లాడ ఉమ తమ కుమారుడు సాయి కుమార్ 2019 నుంచి కనిపించడం లేదని, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినా ఇప్పటి వరకు జాడ తెలియ చెయ్యడం లేదని అర్జీ ఇచ్చారు. అబ్బాయి జాడ కోసం పోలీసులను ఆదేశించాలని, ఆర్థిక సహాయం చేయాలని కోరడం జరిగింది. తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. బొమ్మూరు కి చెందిన బండి బేబి ప్రియ తన భర్త యెహోవా 2021 లోన్ మరణించడం జరిగిందని, వితంతు పెన్షన్ కోసం అర్జీ అందజేశారు. జిల్లా అభివృద్ధి అధికారిని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. రంగంపేట మండలం బడిసివేరి చెందిన కోన సత్యనారాయణ గ్రామంలోని చెరువు గట్టు మీద ఉన్న మంచినీటి ట్యాంకు నిరుపయోగంగాను, అపరిశుభ్రంగాను ఉందని అర్జి అందచేసారు. తగిన చర్యలుచేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే.దినేష్ కుమార్, డిఆర్వో జీ. నరసింహులు, టూరిజం జె డి వి. స్వామి నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు టీ. రాధిక, ఆర్ట్. కృష్ణ నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అప్రమత్తతే ఆయుధం

**– వైద్యులు డా.శ్రావణి**
**– వాతావరణ మార్పులతో విజృంబిస్తున్న వ్యాధులు**
**– అప్రమత్తమైన వైద్యాధికారులు**
**– వ్యాధుల వ్యాప్తికి ఆదిలోనే అడ్డుకట్ట**
**– ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఋతుపవనాలు, ద్రోణి ప్రభావంతో ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతు న్నాయని, వాతావరణ మార్పుల కారణంగా వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులిమేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు డా. యు.ఎన్.ఎన్.శ్రావణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధులు విజృంభించే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంతో పాటు వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా వ్యాధులకు కారణమయ్యే దోమలు, క్రిమి కీటకాలను ఆదిలోనే నిర్మూలించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, దోమలు, ఈగలు, మట్టి మలినాలు, అపరిశుభ్ర వాతావరణం, చేతులను శుభ్రం చేసుకోకపోవడం, నీరు కలుషితం, వంటి వాటి వల్ల వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్న విషయాన్ని ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది ఫీవర్‌సర్వే చేస్తున్నారన్నారు. అంతేగాకుండా వెక్టార్ బోర్న్, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు కలుగజేసే దోమల నివారణకు చర్యలు తీసుకోవడం, శానిటేషన్, త్రాగునీరు శుభ్రతపై ప్రజలలో అవగాహన కల్పించడం, అవసరమైన మందులను వెంటనే ప్రజలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంటు వ్యాధులకు కారణమయ్యే కుళ్ళిన, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకుండా ప్రజలను అప్రమత్తం చేయడం, చేతులను శుభ్రం చేసుకునే విధానాలను ప్రజలకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇళ్ళకు వెళ్ళి వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ హెచ్ఇ పి.సురేష్‌కుమార్, హెచ్ఎస్ సి.హెచ్.వి.అప్పారావుల పర్యవేక్షణలో సిబ్బంది గ్రామాల వారీగా బృందాలుగా విడిపోయి, గృహాలను సందర్శించి రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్నామని, ఆమె తెలిపారు. ప్రతీ ఆశా కార్యకర్త తమ పరిధిలోని ప్రతీరోజు 30 కుటుంబాలను సందర్శించి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించామని తెలిపారు.

మలేరియా, మెదడువాపు సైన్‌ఫ్లూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, నీళ్ళ విరోచనాలు, కలరా, పచ్చకామెర్లు, వంటి వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో ప్రజలకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ తాజా వేడి ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఫీవర్ సర్వే చేసి, ఇళ్ళల్లో జ్వరాల లక్షణాలు ఉన్న వార్కి తక్షణ వైద్య సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అవసరమైన వార్కి పిహెచ్‌సిలో వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ప్రధాన వైద్యురాలు డా. యు.ఎస్.ఎస్.శ్రావణి తెలిపారు.

## రూ.10 కోట్ల 29 లక్షలతో 172 సిసి రోడ్ల నిర్మాణానికి ఆమోదం



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా నిడదవోలు నియోజక వర్గ పరిధిలో రూ.1028 లక్షల 53 వేలతో 172 సి సి రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉపాధి హామీ పథకం లో భాగంగా పెరవలి ఉండ్రాజవరం నిడదవోలు మండల పరిధిలో 172 సీసీ రోడ్ల పనులు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ రూ.1028 లక్షల 53 వేలకు పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. పెరవలి మండలంలో 31 సీసీ రహదారులు పనులు కోసం రూ.317 లక్షల 70 వేలు, ఉండ్రాజవరం మండలం లో 57 సీసీ రోడ్ల కోసం రూ.300 లక్షల 70 వేలు, నిడదవోలు మండలంలో 84 సీసీ రహదారుల పనుల కోసం రూ.409 లక్షల 93 వేలు మేర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం చట్ట నిబంధనలు, మార్గదర్శకాలు మరియు నియమాలను అనుసరించి సంబంధిత ఇంజనీరింగ్ విభాగాలు పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## నగరంలో ఇప్పటికే పనులు ప్రారంభించిన మేజర్ డ్రైన్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**– అంతర్గత రహదారులు, కల్వర్ట్స్, స్ట్రీట్ లైట్ పై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.**
**– ప్రజారోగ్య లక్ష్యంగా డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, మురుగనీరుపారుదల, మెరుగైన శానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలి**
**– సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలు మురుగు నీటి వలన ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఇప్పటికే పనులు ప్రారంభించిన మేజర్ డ్రైలను యుద్ధ ప్రాతిపదికిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 37వ డివిజన్‌లో స్థానిక నాయకులు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 37వ వార్డు 36 వ వార్డును అనుసంధానం చేస్తూ మేజర్ డ్రైయిన్ గత ప్రభుత్వంలో నిర్మాణం పనులు చేపట్టగా 2018 సంవత్సరం నుంచి ఆ పనులు ముందుకు సాగటం లేదన్నారు. ఈ పనులకు సంబంధించి నగరపాలక సంస్థ అధికారులు సమీక్ష చేస్తున్నామని చెప్తున్నప్పటికీ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం జాప్యం జరిగిందని పేర్కొన్నారు. ఈ అంశంపై సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి నెలరోజులు లోపు ఈ మేజర్ డ్రైన్ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ డ్రైన్ నిర్మాణం పూర్తయితే లలితా నగర్, ఆదమ్మ దిబ్బ ప్రాంత ప్రజలకు మురుగునీరు సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా డ్రైన్ డీసెల్ టేషన్ సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆరోగ్యక రమైన ఇబ్బందులు లేకుండా పూర్తిసాయిలో శానిటేషన్ మురుగునీటి పారుదలయ్యేలా నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించాలని శాసన సభ్యులు అధికారులకు సూచించారు. ఈ సందర్భ ముగా శాసన సభ్యులు క్షేత్రస్థాయి పర్యట నలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు అంతర్గత రహదా రులు, శానిటేషన్, కల్వర్ట్స్, స్ట్రీట్ లైట్‌వంటి అంశాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులు సూచించారు. ప్రజారోగ్య సంరక్షణ లక్ష్యంగా నగరపాలక సంస్థ వైద్యాధికారులు ఆరోగ్య ఇంటిం టికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యు,లోకేష్,ఆశ వర్కర్స్. సచివాలయం, సచివాలయం సెక్రటరీస్, ఏ.ఈ,డి.ఈ. ఆర్.పి, రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

## ఇద్దరికి కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇచ్చిన కమిషనర్



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు సోమవారం ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. జగన్నాధపురం ఎం.ఎస్.ఎన్.మూర్తి మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తూ మరణించిన సత్యనారాయణ స్థానంలో ఆయన భార్య దుర్గాదేవికి నగరపాలక సంస్థ సాధారణ విభాగంలో పనిచేసేలా ఉత్తర్వులు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ మృతి చెందిన తాతబ్బాయి స్థానంలో ఆయన సతీమణి సంగంరెడ్డి భవానిని పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేసే అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృద్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

## 14 గంటలపాటు నిరంతరంగా శ్రీమద్భాగవత ప్రవచనాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆషాడశుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ నెల 17తేదీన ఉదయం 8గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సుప్రసిద్ధమైన పండితులచే తెలుగులో భాగవతమును 14 గంటలపాటు నిరంతరం ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆద్యాత్మవిద్యా ప్రతిష్టానము అధ్యక్షులు, సుధాపండితులు డా.మాళిగి విద్యానిది ఆచార్య తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రవచనాలు ఏర్పాటు చేసామని ఆయన వివరించారు.ఈ ప్రచన కార్యక్రమములో సుధా పండితులు వరదాచార్య కరణం, వెంకటగిరీశ ఆచార్య, ఖేడా కృష్ణమాచార్య, వాసుదేవాచార్య కానుగోవి, నాగేంద్ర ప్రసాద్ ఆచార్య, జయతీర్ధ ఆచార్య పగడాల, శ్రీనిధి ఆచార్య మదనపల్లి, విజయ సింహచార్య, సుమంతాచార్య పాటిల్, నంబి వాసుదేవాచార్య, కడకోలు ప్రసన్నాచార్య, నరసింహ ఆచార్యసుళిభావి పాల్గొంటారని తెలిపారు.

# సేవలకు గుర్తింపుగా 'ఉప్పొంగిన అభిమానం'






**– నూతన కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఘన సత్కారం**
**– గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో స్వాగతం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గతంలో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసి గిరిజనుల అభిమానాన్ని చూరగొన్న ఒక ఐఏఎస్ అధికారికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గతంలో (2017) రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసి అద్భుతమైన సేవలందించి మరలా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా రావడంతో ఆదివాసులు అందరి హృదయాల్లో గూడు కట్టుకున్న నూతన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను అన్ని గిరిజన తెగలు మేళ తాళాలతో గిరిజన తెగల సంస్కృతి సాంప్రదాయంతో ఘన స్వాగతం పలికారు. సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బంగ్లా వద్ద నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాదిమంది ప్రజలు ర్యాలీగా ఊరేగింపు నిర్వహించారు. నూతన కలెక్టర్ జై జై అంటూ నినాదాలతో ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాదిమంది గిరిజనులు ఘన స్వాగతం పలికారు ఈ భారీ ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపట్టే విధంగా గిరిజన మహిళలు, కళాకారులు నృత్యం చేస్తూ సాంప్రదాయబద్దంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ ఎ.యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులకు ఇక్కడ పరిస్థితులను బట్టి గిరిజనులందరికి అందుబాటులో ఉంటూ సేవ చేస్తే ఏ అధికారికైనా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లాలో యువ ఐఏయస్ అధికారులు గిరిజన జిల్లాలో పనిచేస్తున్నారని, అందరూ కలిసి ఒక టీంగా ఏర్పడి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే విధంగా తమ వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు అర్హులైనవారందరికీ పథకాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాకు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో మేళ తాళాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నందుకు పేరుపేరునా అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఇటువంటి కార్యక్రమం నా జన్మలో మర్చిపోనని నూతన కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు వెదుర్ల లచ్చిరెడ్డి, మఠం విజయ్ భాస్కర్, జి.డి.రామారావు దొర, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు, జిసిసి మాజీ డి.యం. పులిమెట్ల మోహన్‌రావు, జడ్పీటీసీలు గొర్లె బాలాజీ బాబు, బేబీ రాణి, నిరంజనీ దేవి, పండా చెల్లన్న దొర, కింటుకూరు లక్ష్మణరావు, వాస సత్యనారాయణ, దూళి డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీరమణి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం –పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, డీపీవో కె.భారతి సౌజన్య, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, డీఎల్డీవో పి.నారాయణ మూర్తి తదితరులు వినతులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో రెవిన్యూ, పింఛన్ల, ఆరోగ్యశ్రీ, ఇండ్ల స్థలాలు, ఆన్‌లైన్‌లో భూమి నమోదు వంటి అంశాలపై 470 అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన వినతలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆమె సూచించారు. ఈ అర్జీలపై ప్రత్యేకదృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర నేత దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు ) మాట్లాడుతూ దాసు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్న ఎంతోమంది రోగులు వారి తాలూకు బంధువులకు అన్న వితరణ చేయడం చాలా ఆనందకరమన్నారు. దాసు ఇటువంటి తరహా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే వనమాడి కోరారు. వాసిరెడ్డి ఇంటి వద్ద అభిమానులు పెద్ద సంఖ్యలో రావడంతో రమణయ్యపేటలో ఉన్న ఆయన గృహం కోలాహలంగా మారింది. వాసిరెడ్డికి కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కాపు సామాజికవర్గ నేతలు బావిశెట్టి ప్రసాద్, సిద్దు నూకరాజు, రామదేవు సీతయ్య దొర, పి.శేతు మాధవరావు, మాదారపు తాతాజీ, దొడ్డిపట్ల అప్పారావు, పామర్తి కోటేశ్వరరావు, రాజకుమారి, హైమావతి, భోగేశ్వరీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రాక్ సిరామిక్స్ కార్మికుల నిరసన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** అక్రమ తొలగింపులకు నిరసనగా రాక్ సిరామిక్స్ గేటు ముందు సిఐటియు ఆధ్వర్యంలో రాక్ సిరామిక్స్ కార్మికులు నిరసన తెలియజేసారు.

ఈ సందర్భంగా కార్మికులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గేటు ముందు కార్మికుల పోరాటం 90 రోజులు చేరుకుందని అన్నారు. కార్మికులను అక్రమంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించిందన్నారు. 5 సార్లు జాయింట్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు జరిగినా యాజమాన్యం మంకుపట్టుదలతో వ్యవహరిస్తుం దన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుంటే కార్మిక శాఖ అధికారులు ఎందుకు కార్మికులను విదులోకి తీసుకోవీలని ఆదేశించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రికి కూడా కంపెనీ యాజమాన్యం అబద్దాలు చెబుతున్నదని ఎద్దేవ చేసారు. నిన్న జరిగిన జాయింట్ మీటింగ్ లో కార్మిక శాఖ మంత్రితో చర్చలకు అవకాశం ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కలెక్టర్ ను కలసి సమస్యను వివరిస్తానని తెలిపారని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్,చంద్రశేఖర్, గంగాధర్,సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, ంగారావు,అర్జున్‌రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్బన్ ఉద్గారాల నియంత్రణపై రైతులకు శిక్షణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం. జర్మని సంస్థ, వలమ్ అగ్రి ఆధ్వర్యంలో వక్కలంక, కముజువారిలంక, ఇరుసుమండ, కె.పెదపూడి, ముక్కామల, పుల్లేటికుర్రు గ్రామాల్లో కార్బన్ ఉద్గారాల నియంత్రణపై రైతులకు శిక్షణా తరగతులను సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ప్రకృతి వ్యవసాయ అధికారి జె.ఎలియాజర్ మాట్లాడుతూ అధికంగా సాగునీరు వినియోగిస్తే భూమి యొక్క భౌతిక రసాయనిక, జీవ ధర్మాలు మారిపోయి పంటలు పండించడానికి వీలు కాకుండా తయారవుతున్నాయన్నారు. సాగు ఎంతవరకు ఉపయోగమో అంతవరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. రసాయనిక ఎరువులకు బదులుగా ఘన, ద్రవ జీవామృతాలను వినియోగించాలన్నారు. అలాగే పురుగులు, తెగుళ్ల నివారణకు ప్రత్యామ్నాయంగా కషాయాలను వాడాలని రైతులకు వివరించారు. ప్రతీ రైతు పెరటి తోటలు పెంచడం వల్ల భూమి సారం పెరగడంతోపాటు అధిక లాభాలు పొందవచ్చన్నారు. వరి గట్లు చుట్టూ పలు పంటలు పెంచుకోవడంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్ర ప్రతినిధులు ఉదయ్, ప్రసంగి, అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం ప్రతినిధి అఖిలాయాదవ్, అడిషినల్ డీపీఎం సత్యనారాయణ, ఎన్ఎఫ్ఏ రాధిక, ఎంపీ ఎ.నాగవేణి, ఐసీఆర్పీలు, యూనిట్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సంకల్ప్ సేవలు ప్రశంసనీయం




కాకినాడ, మేజర్ న్యూస్ : చిన్నారుల్లో చైల్డ్ హుడ్ కేన్సర్ పై అవగాహన కల్పించడం, పేపర్ బ్యాగ్స్ తయారు చేయడం నేర్పించడ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ సంకల్ప్ సేవలు ప్రశంసనీయంఅనిలయన్స్ పాస్ట్ గవర్నర్లు డా.బాదం బాలకృష్ణ, ముంజూలూరి విశ్వేశ్వరరావులు పేర్కొన్నారు. కాకినాడ విద్యాంజలి స్కూల్ లయన్స్ క్లబ్ సంకల్ప్ ఆధ్వర్యంలో డెంటల్ క్యాంప్, పేపర్ బ్యాగ్ మేకింగ్, చైల్డ్ హుడ్ కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సంకల్ప్ ప్రెసిడెంట్ ఎస్.లావణ్య అధ్యక్షత వహించగా లయన్స్ పాస్ట్ గవర్నర్ డా? బాదం బాలకృష్ణ ముఖ్యఅతిథిగాను, పాస్ట్ గవర్నర్ ముంజూలూరి విశ్వేశ్వరరావు విశిష్ట అతిథిగా పాల్గొని డెంటల్ క్యాంపు, చైల్డ్ హుడ్ కేన్సర్ అవేర్నెస్ క్యాంపెయిన్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో డెంటర్ వైద్యులు డా. జుబేదా, డా. రేఖా, డా. రమ్య, డా. శ్రీప్రియాంక, డా. నూరానీలు పాల్గొని 500 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి పేస్టులను బహుకరించారు. అనంతరం చిన్నారులకు పేపర్ బ్యాగ్స్ తయారు చేయించడం నేర్పించారు. కార్యక్రమంలో చిన్నారులు 150 పేపర్ బ్యాగ్లు తయారు చేసారు. అనంతరం గైనాకాలజిస్ట్ డా. రమ్య చిన్నారులకు చైల్డ్ హుడ్ కేన్సర్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాంజలి స్కూల్ కరస్పాండెంట్ సంధ్య క్లబ్ సెక్రటరీ సెక్రటరీ డా. సువర్చల, ట్రెజరర్ మాలతి, ఎల్.సి.ఎఫ్. కో–ఆర్డినేటర్ మెట్టా రాధ క్లబ్ సభ్యులు మాధురి, మౌనికా, పలువురు క్లబ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి పాఠశాలలో భోజనం చేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం, మేజర్ న్యూస్ : తాను ఎమ్మెల్యే అనే గర్వం లేకుండా చిన్నారులతో ముచ్చటిస్తూ పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులు వారి ద్వారానే అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి నేలపై కూర్చుని మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే భోజనం చేశారు. మెనూ ప్రకారం వండిన బిర్యానీ, బంగాళదుంప కూర నిర్వాహకులు ఎమ్మెల్యేకు వడ్డించారు. దాంతో పార్టీ శ్రేణులు, గ్రామస్తులు మరొకసారి ఎమ్మెల్యే సింపుల్ సిటీ పట్ల ప్రశంసలతో ముంచెత్తారు. ఆ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారని సంబరపడిపోయారు.ఐ. పోలవరం మండల పరిధిలోని జడ్పిపి హైస్కూల్‌లో ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సోమవారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసి అనంతరం విద్యార్థులతో కలసి మిడ్ డే మీల్స్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మంచిగా చదువుకొని ఒక లక్ష్యంతో మీరు చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరవేరుతారని, మీరు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరిగా పాటించాలని అంతే కాకుండా భోజనం నాణ్యతగా ఉండేటట్లు చూసుకోవాలని ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు, మిడ్ డే మీల్స్ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. విద్యార్థులకు బ్యాగ్ పుస్తకాలు తదితరు వాటిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తర్వాత పాఠశాల తరగతులు మరియు పాఠశాల చుట్టూ ఎమ్మెల్యే పరిశీలించి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి డ్వాక్రా సిసి రమేష్‌పై ఎంక్వైరీ కమిటీ విచారణ

**– దురుసు ప్రవర్తన నిజమే.. కమిటీ సభ్యులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి క్లస్టర్ కు చెందిన డ్వాక్రా సిఎ ల ఫిర్యాదు మేరకు ఖండవల్లి సీసీ రమేష్ పై ఎంక్వయిరీ నిమిత్తం జులై 15వ తేదీ సోమవారం పెరవలి ఏపిఎం ఆఫీస్ వద్ద రాజమండ్రి డిఆర్డిఏ ఆఫీస్ నుండి వచ్చిన విచారణ కమిటీ సభ్యులు రాజమండ్రి ఏపిఎం త్రిమూర్తులు, జెండర్ ఏపిఎం నాగలక్ష్మి, ఏరియా కోఆర్డినేటర్ రాజాబాబు లు పెరవలి వచ్చి ఏపీఎం ఆఫీసులో విచారణ చేపట్టారు. ఈ విచారణలో పెరవలి మండల సమాఖ్య ప్రెసిడెంట్ ఆగర్తి స్వరూపా రాణి పాల్గొని ఫిర్యాదుదారుల సమస్యలను ఆలకించారు.వివరాల్లోకి వెళ్తేతూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో డ్వాక్రా సిసిగా పనిచేయుచున్న రమేష్ డ్వాక్రా శ్రీనిధి లోన్లు మంజూరు నిమిత్తం ఒక్కొక్క సిఎ వద్ద రూ 500 రూపాయలు వసూలు చేసి తనకు లంచం గా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నారు. ఇవ్వకపోతే మీ ఉద్యోగాలు తీసేస్తాము అని బెదిరిస్తున్నారు దయచేసి మమ్మల్ని ఆ సీసీ రమేష్ భారీ నుండి రక్షించండి అని ఖండవల్లి గ్రామానికి చెందిన సీఏ లు జూలై 4వ తేదీ రాజమండ్రి డిఆర్డిఏ పిడి మూర్తి కు ఫిర్యాదుతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. సదరు ఫిర్యాదులో వారు తెలిపిన వివరాలు ప్రకారం సీసీ రమేష్ గతంలో కూడా సెప్టెంబర్ 21 తేదీన ఐడి కార్డ్ ల విషయంపై కూడా మమ్ములను చాలా ఇబ్బంది పెట్టి ఉన్నారు అన్నారు.మహిళాలమైన తమకు ఫోన్లలో అభ్యంతర మెసేజ్లు పెడుతూ చాలా ఇబ్బందులకు గురి చేసి ఉన్నారు. దీనిపై లోగడ ఏపీఎం గారికి అక్టోబరు మూడో తేదీన 2023 వ సంవత్సరంలో కంప్లైంట్ ఇచ్చి ఉన్నాము అప్పటి కంప్లైంట్ కాపీ కూడా మీకు దీంతో పాటు జత చేయుచున్నాము. మా మహిళలు అందరపై అసభ్యంగామాట్లాడుతు దురుసుగా ప్రవర్తించడం మేము ఆడవారము అని చూడకుండా దురుసుగా మీదకు రావడం జరిగింది. అప్పట్లో ఈ విషయాలన్నీ అధికారులకు తెలియపరచి ఉన్నాము అప్పటినుండి సదరు సిసి రమేష్ గ్రూప్ మీటింగ్లు పెట్టి గ్రూప్ అందరి సభ్యులు దగ్గర మమ్మల్ని ఆడవారు అని చూడకుండా దురుసు ప్రవర్తనతో అసభ్యంగా మాట్లాడటం జరుగుతుంది అన్నారు. మేమందరం ఇన్ని సంవత్సరాలుగా మా ప్రజలతో మమేకంఐ మా ఖండవల్లి క్లస్టర్ కు లోగడ మూడు సంవత్సరాల సీసీ లేకపోయినా అన్ని పనులు సక్రమంగా చేసియున్నాము. ఇప్పుడు ఈ సీసీ రమేష్ గారు రావడం తమను చులకనగా మాట్లాడటం వల్ల మేమంతా మానసికంగా చాలా అలసిపోయాము. కావున వెంటనే సిసి గారి పై చర్యలు తీసుకుని ఆయన నుండి మమ్మల్ని విముక్తిచేయవలసిందిగా కోరుచున్నాము. మా ఈ నాలుగు సంవత్సరాల పోరాటన్ని మీరు అర్థం చేసుకుని తగు చర్యలు తీసుకుంటారని సిసి రమేష్ ని వెంటనే ఇక్కడి నుండి పంపించి మా మహిళల ఆత్మగౌరవంనిలబెట్టండి అని వారు ఎంక్వయిరీ అధికారులను కోరారు. ఈ ఎంక్వయిరీపై వివరాలను మేజర్ న్యూస్ ఎంక్వైరీ కమిటీని అడుగగా సిసి రమేష్ దురుసు ప్రవర్తన నిజమేనని కమిటీ నిర్ధారించిందని అన్ని విషయాలతో కూడిన ఎంక్వైరీ రిపోర్టును ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజమండ్రి వారికి సమర్పిస్తామని తదుపరి చర్యలు తీసుకునే అధికారం ప్రాజెక్టు డైరెక్టర్ కు మాత్రమే ఉంది అని ఎంక్వైరీ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## కాండ్రకోట బెడ్ రెగ్యులేటర్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో గ్రామ పరిధిలో గల ఇరిగేషన్ శాఖకు సంబంధించి బెడ్ రెగ్యులేటర్ కూలిపోయి సుమారు 5 సం.లు అవుతున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దానికి క్రింద సుమారు 1000 ఎకరాల ఆయకట్టు ఉందని, అలాగే కాండ్రకోట ప్రజలే కాకుండా కట్టమూరు, జె.తిమ్మాపురం, తూర్పుపాకలు, గ్రామాల ప్రజలు, పశువులకు పశుగ్రాసం తెచ్చుకోవడానికి నిత్యం ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగపడేదని, దీనిని వెంటనే నిర్మించాలని సోమవారం పెద్దాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డికి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎలిశెట్టి నాని ఆధ్వర్యంలో ఆయా గ్రామాల రైతులు వినతిపత్రం అందజేశారు.

## బుద్దాకు డాక్టర్ బోస్ మ్యాజిక్ స్టార్ అవార్డ్




పెద్దాపురం,మేజర్‌న్యూస్:ఎపి మెజిషియన్స్ అసోసియేషన్ గుంటూరు వారి ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్‌లో జరిగిన 40వ ఇంద్రజాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణానికి చెందిన జాతీయ స్థాయి సైంటిఫిక్ మెజిషియన్ బుద్దా శ్రీనివాస్‌కి డాక్టర్ బోస్ మ్యాజిక్ స్టార్ అవార్డును ప్రధానం చేసినట్లు అవార్డు గ్రహీత బుద్దా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను పిసిసి అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, యుటిఎఫ్ నాయకులు జి.ప్రభాకర వర్మ, జెవివి నాయకులు అనంతరావు, రవివర్మ, రేవతి సైన్స్ ఫౌండేషన్ శ్రీ కృష్ణ సాయి, ఫేస్‌బుక్ సభ్యులు, ప్రజానాట్యమండలి నాయకులు వీర్రాజు, కృష్ణ, క్రాంతికుమార్, తదితరులు అభినందించినవారిలో ఉన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1,23,29,856లు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు.

33 రోజులకు కాలానికి రూ.1,23,29,856లు, వెండి కేజీ, పలు దేశాలకు సంబంధించి విదేశీ కరెన్సీ నోట్లు, క్షేత్రపాలకుడు విశ్వేశ్వరస్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ.2,96,819లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌లు భూపతిరాజు కిషోర్ కుమార్, నాగ మల్లేశ్వరరావు, ఈవో కామేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిరాజు



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంకి ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిరాజు కుటుంబ సమేతంగా విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బుచ్చిరాజు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

# భూదాన యజ్ఞ బోర్డు భూములను కాపాడండి

**– గత ప్రభుత్వ హయాంలో మాపై జరిగిన ఘటనల కారకులపై చర్యలు తీసుకోండి**
**– భూదాన యజ్ఞ బోర్డు స్థలపట్టా లబ్ధిదారులు**
**– రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భూదాన యజ్ఞ బోర్డు తమకు ఇచ్చిన స్థలపట్టాలు పొందే అవకాశాన్ని కాపాడాలని, గత ప్రభుత్వంలో మాపై జరిగిన ఘటనలపై అందుకు కారకులైనవారిపై కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ భూదాన యజ్ఞ బోర్డు స్థలపట్టా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని పంపించారు.కాకినాడ అర్బన్ రమణయ్యపేట సర్వే నెంబర్లో 144/1, 144/3 భూదాన యజ్ఞ బోర్డు భూముల 163 లబ్ధిదారులు సలాది, అనిల్, నాగబాబు, నాగదేవి, చుగాని మనోజ్, నాగ సీత, భవాని, పితాని శ్రీను, బాలరాజు, కామేశ్వరరావు, ఈగల వీరబాబు తదితరులు ముందుగా ఎమ్మెల్యే కొండబాబు దగ్గర తమ సమస్యలను గురించి వివరించారు. అనంతరం కమిషనర్‌కు భూదాన యజ్ఞ బోర్డు లో చెత్త, డ్రైనేజీ లో వేస్ట్ వేస్తున్నారు అని గ్రీవెన్స్‌కి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జిల్లా కలెక్టర్‌కి తమ గోడు వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. 2014 సంవత్సరంలో భూదాన యజ్ఞ బోర్డు వారు 163 మంది పేదలను గుర్తించి స్థల పట్టాలు మంజూరు చేశారని, 2016 సంవత్సరంలో వీటిమీద న్యాయస్థానం కేసులు కారణంగా సాంకేతిక సమస్యలతో మా స్థల పట్టాల సమస్య పరిష్కారం కాలేదు. ఈ కేసు 42730/2016, 7262/2017, 4993/2022. ఔా నెంబర్లో హైకోర్టు నందు విచారణ జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, పలువురు కార్పొరేటర్లు గ్రూప్ మాఫియాగా ఏర్పడి ఇక్కడి భూదాన యజ్ఞ బోర్డు భూమిలో ఒక్కో కార్పొరేటర్‌కు 100 గజాల వంతున స్థలాలు కేటాయించుకుని మమ్ములను అన్యాయం చేయడానికి ప్రయత్నం చేసారు. ఈ విషయమై కలెక్టర్‌కు, ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసంక్షేమ సంఘం అండతో ధైర్యంగా రోడ్డు మీద ఉద్యమాలు చేసాము. ఫలితంగా ఆక్రమణ కూడదని రెవిన్యూ వారు బోర్డులు పెట్టారు. వాటిని ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్ గ్రూప్ మాపియా తొలగించి దౌర్జన్యంగా ప్రోక్లైనర్స్ పంపించి గ్రావెల్ వేయించి రోడ్లు వేసి ఇదేమిటి అని అడిగిన మాపై కేసులు పెట్టించారన్నారు. ఇటీవలనే ఆ కేసులను కోర్టు వారు కొట్టి వేశారన్నారు. మమ్ములను వారు భయపెట్టారు, కొట్టారు, బెదిరించారు, దౌర్జన్యం చేసారు, కేసు లు పెట్టారు, అపరిచిత వ్యక్తులను మా ఇండ్ల కు బంధువుల ఇండ్లకు పంపించి మేము ఇంటిలో లేని సమయంలో కుటుంబ సభ్యులను తీవ్రంగా బెదిరించారు, పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదు అంటూ కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఇక్కడి భూములు ఆక్రమణ జరిగాయి. భూదాన యజ్ఞ బోర్డు భూములు ఎవరు ఆక్రమించిన నేరమే. మాకు ఇచ్చిన పట్టాలు వాస్తవమని రెవిన్యూ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పడిన కేసు కోర్టులో వున్నందున తదుపరి కార్యాచరణ వరకు వేచి ఉండాలని తెలిపారు. ఈ మేరకు ఆ భూముల్లో ఆక్రమణలు జరగకుండా యజ్ఞ బోర్డు ద్వారా పట్టాలు పొందిన మేమంతా స్థానిక పెద్దల ద్వారా ఎప్పటికప్పుడు కాపాడుకుంటున్నాము అన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, కలెక్టర్ ప్రత్యేక విచారణ చేయించి మాకు భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థల పట్టాలు పొందే అవకాశాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో మాపై జరిగిన ఘటనలపై ఇందుకు కారకులైనవారిపై కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరుతున్నా మని తెలిపారు. ఈ లేఖతో పాటుగా భూదాన యజ్ఞ బోర్డు స్థలపట్టా లబ్ధిదారుల జాబితా (మరియు) కోర్టు కేసులు కాపీ, ఆక్రమణ జరిగిన ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్స్, జతపర్చినట్లు వెల్లడించారు. రాష్ట్ర డిజిపికి, గవర్నర్‌కి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ లేఖ కాపీలు పంపించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న జె.సి. రామ సుందర్‌రెడ్డి

**– అర్జీలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలి – జెసి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:**సోమవారం పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం పట్టణంలోని శ్రీ మట్టే ఆదినారాయణ నాగమణి ఆర్యవైశ్య సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఆర్డీఓ జె.సీతా రామారావుతో కలసి పెద్దాపురం నియోజకవర్గంలోని పరిసర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను, వినతులను స్వీకరించారు. ఈ అర్జీలకు పరిష్కారం త్వరితగతిన చూపాలని జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భూమి ఆన్‌లైన్‌లో నమోదు, సర్వే, ఫించన్లు, ఇండ్ల స్థలాలు, టిడ్కో గృహాలు, భీమా, సదరం సర్టిఫికెట్లు మంజూరు, మురుగు కాల్వ పూడిక తొలగింపు, పారిశుద్యం వంటి అంశాలపై సుమారుగా 274 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై నమోదు అయిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీదారులకు సకాలంలో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ కమీషనర్లు కె.వి.పద్మావతి, జె.రామారావు, తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ డిఎం&హెచ్ఓ డా.సరిత, డిఎల్‌పిఓ ఎం.బాలామణి, ఎబిసి డబ్లూఓ ఎన్.రాజేశ్వరి, ఎఎస్‌డబ్లూఓ వాణి, డివైఇఓ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు సతీష్‌రెడ్డి, ఎటిఓ కాళికృష్ణ, పిఆర్‌డిఇ భాస్కర రమేష్, ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్, ఎంపిడిఓ ఉషారాణి, ఎపిఎం పుప్పాల సూర్యనారాయణ, మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రకాశరావు, ఆర్డీఓ కార్యాలయ డిటి భానుకుమార్, కాంతారావు, డివిజన్ స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసి, పి& డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు

**– ఆర్డీఓ సీతారామారావు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ జె.సీతారామారావు అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.పి.సరిత ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి, పి& డిటి) పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర సంబంధిత వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత తెలుపుతూ తుని పట్టణంలో సత్య స్కాన్ కొత్త రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, శ్రీ స్కాన్‌లో మిషన్ మార్పు చేయడం జరిగిందని, ఏలేశ్వరి అమ్మ హాస్పటల్‌లో రెన్యువల్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సత్యకుమార్, కందుల వెంకటాచలం, ఎన్‌జిఓ సభ్యులు పల్లా వాసవి, వైద్యులు డా.ఎల్.అనూషరాయ్, డా.ఎల్.నిహారిక, వైద్య సిబ్బంది రమణమ్మ, వీరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## వడ్లమూరు గ్రామ క్రీడాకారుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామానికి చెందిన కల్తూరి మనోహర్ (ఎస్.బి.ఎస్.ఆర్.సి. కబాడి క్లబ్) నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ జాతీయ స్థాయి పోటీలలో కబడ్డిలో ప్రతిభ కనబరిచి జూనియర్ ఇండియా కబడ్డి ప్రొబబుల్స్‌కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వడ్లమూరు గ్రామ టిడిపి అధ్యక్షులు దేవళ్ళ సతీష్, దేవళ్ళ బోస్, రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, సెక్రటరీ వై.శ్రీకాంత్, విశ్రాంత పిఇటి తాళ్ళూరి వైకుంఠం, పాలచర్ల ఉమ మహేశ్వరరావు (బుజ్జి), మోతుకూరి ఆదినాయణ (మూర్తి), బిక్కిన వెంకటేశ్వరరావు, దేవళ్ళ కాశీరాజు, దేవళ్ళ మహేష్, వడ్లమూరు తెలుగు యువత సభ్యులు, కోచ్ మురళీకుమార్, తూర్పుగోదావరి జిల్లాకి చెందిన కబడ్డి క్రీడాకారులు మనోహర్‌ను అభినందించినవారిలో ఉన్నారు.

## మున్సిపల్ స్థలాలు కాపాడాలని కమిషనర్‌కు వినతి

**– కమిషనర్‌కు వినతి పత్రం అందించిన టిడిపి కౌన్సిలర్లు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పురపాలక సంఘ పరిధిలోగల మున్సిపల్ స్థలాలు కాపాడాలని మున్సిపల్ కమిషనర్ నామ కనకారావుకు మరియు స్థానిక తహసిల్దార్‌కు టీడీపీ కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ప్రజా పిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఉన్నత పత్రాన అందజేశారు. పట్టణంలో పురపాలక సంఘం ఆస్తులు కాపాడి పరిరక్షించాలని, ఖాళీ స్థలాలు దొంగ సంతకాలతో ఫేక్ పట్టాలు సృష్టించి కొంతమంది అమ్మేశారని, పట్టణంలో పురపాలక సంఘంనకు సంభందించిన స్థలాలు వివరాలు మరియు ఆక్రమిం చిన వారి పైన విచారణ చేపట్టి న్యాయపరమైన చర్యలు తీసుకోవా లని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు, కౌన్సిలర్ అల్లవరపు నగేష్, మరియు నల్లా శ్రీను, రాయుడు శ్రీనుబాబు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మీరేం చేస్తున్నారు.? ఐసిడిఎస్ సమీక్షలో కలెక్టర్ ప్రశాంతి

**– బాల్య వివాహాలు, స్త్రీ, శిశు సంరక్షణ, బాలిక విద్యా, గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలి**
**– ఇప్పటి నుంచి స్త్రీ సంక్షేమం, భద్రత, భరోసా, బాలిక విద్యపై దృష్టి కేంద్రీకరించాలి**
**– రోజు బాలిక పాడావోపై క్షేత్ర స్థాయిలో ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలి**
**– కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇప్పటి నుంచి స్త్రీ సంక్షేమం, భద్రత , భరోసా , బాలిక విద్యా పై దృష్టి కేంద్రీకరించాలని, వర్చువల్ ద్వారా ఐ సి డి ఎస్ కేంద్రాల నిర్వహణా , పనితీరును ప్రత్యేక్షం గా పర్యవేక్షణ సమీక్ష చేస్తానని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేసారు. సోమవారం కలెక్టరేట్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సి డి పి వో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా స్త్రీ శిశు సంక్షేమ, ఆరోగ్య పరంగా , బాలిక విద్యా, గర్భిణీ లకి ఖచ్చితమైన ఆరోగ్య సంరక్షణ వంటి వాటిపై ప్రత్యక్ష పర్యవేక్షణ కలిగి ఉండాలి. బాలికల, స్త్రీల సంరక్షణ కోసం ఏ వారం – ఈ రోజూ ఏ కార్యక్రమం చెయ్యాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. బేటి పాడావో – బేటి బచావో య్యొక్క ముఖ్య ఉద్దేశ్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడమే అని స్పష్టం చేశారు. అదే విధంగా ఏదైనా ఒక సూక్ష్మ ప్రణాళిక చేపట్టడం ద్వారా ఫలితాలు సాధించడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. బాలిక సంరక్షణ విషయంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ఒకే కుటుంబంలో రక్తహీనత, బలహీనత ఒక్కరికే రావడం లో గల కారణాలు పరిశోధన వాటికి పరిరక్షణ చర్యలు తీసుకోవలసి ఉంది. అందుకు అనుగుణంగా సప్లిమెంటరీ ఆహార పదార్థాలు అందించడం ద్వారా అటువంటి పిల్లల్ని సంపూర్ణ ఆరోగ్యం చెయ్యడానికి సాధ్యం అవుతుందని ప్రశాంతి తెలియ చేసారు. ప్రతి ఒక్కరికీ ఒకే రకమైన చికిత్స విధానం కాకుండా ఆయా స్త్రీల , పిల్లల ఆరోగ్య పరిస్థితి ని అంచనా వేసి తదుపరి పోషక ఆహారం అందించాల్సి ఉంటుందన్నారు. కేసు వారీగా అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు ఉన్న ఆలోచన తీరును విడనాడాలి, సామాజిక బాధ్యత గా విద్యా, ఆరోగ్య, భద్రతా లక్ష్యంగా స్త్రీ శిశు సంరక్షణ కోసం పనిచేయాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ఆమేరకు ప్రచారం కల్పించేలా ప్రతీ సమావేశంలో బ్యానర్లు ప్రదర్శన చెయ్యడం, సామాజిక మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలియ చేశారు. ఏ ఒక్క తల్లి బలహీనంగా ఉన్నా పిల్లలు కావాలని కోరుకొరు, ఆమేరకు తల్లుల్లో అవగాహన కల్పించ కలిగితే సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన పిల్లలు పుట్టే అవకాశం ఉందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో కలెక్టర్ గా నా ప్రాధాన్యత లో పిల్లల ఆరోగ్య సంరక్షణ , బాలిక విద్యా, బాల్య వివాహాల అరికట్టుట అన్నారు. క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల సందర్శనకు రావడం జరుగుతుందని, ఆ సమయంలో ప్రీ స్కూల్ నిర్వహణా, హాజరు శాతం ప్రత్యక్షంగా పరిశీలన చేస్తానని కలెక్టర్ తెలిపారు. పోక్సోకు చెందిన 34 రిపోర్టు కాగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. మహిళా ప్రాంగణంలో శిక్షణా కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కే.విజయ కుమారి,జిల్లా పిల్లల సంరక్షణా అధికారి రాజ్ కుమార్, సిడిపీవోలు పాల్గొన్నారు.

# చల్లా పేనల్‌కు టీఎన్టీయుసీ మద్దతు



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తెలుగుదేశం బీజేపీ జనసేన కూటమి చైర్మన్ చల్లా శంకర్రావు పేనల్ కు విజయం చేకూరాలని ధవళేశ్వరం మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబు నివాసంలో ఏర్పాటు చేసిన శిబిరంకు హార్లిక్స్ ఫ్యాక్టరీ టీఎన్టీయుసీ నాయకులు విచ్చేసి మద్దతు తెలిపారు. జిల్లా టీఎన్టీయుసీ అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజుకు పేనల్ లో అవకాశం కల్పించినందుకు కూటమి నాయకులకు చైర్మన్ అభ్యర్థి చల్లా శంకర్రావు గారికి కృతజ్ఞతలు తెలియ జేశారు, పేనల్లో గల పది గుర్తులకు ఓట్లు వేయించి మంచి ఆధిక్యం తో విజయం చేకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో చప్పిడి ప్రసాద్, కె.వి.నాగేశ్వర రావు, కట్టా నరసింహారావు, హరిబాబు, గోపీ శంకర్, వి.శ్రీను, గుత్తులు రమణ, దుర్గా ప్రసాద్, వాసంశెట్టి కుమార్, గణేష్, యర్రమోతు ధర్మరాజు, పిన్నింటి ఏకబాబు, ఆళ్ళ ఆనందరావు,నీలి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌ఫీల్డ్ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశం

**– క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి సిఫార్సులు చెయ్యాలి**
**– ఫ్లయింగ్ జోన్ ఏరియాలో పక్షుల, కోతుల విహారం నియంత్రణా కోసం చర్యలు**
**– వరద, వర్షపు నీరు దిగువ ప్రాంతానికి పారే విధంగా చర్యలు పై సమీక్ష**
**– కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రీ విమానాశ్రయం య్యొక్క విశిష్టత, పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యతా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ అధ్యక్షతన "ఎయిర్‌ఫీల్డ్ పర్యావరణ నిర్వహణ కమిటీ" సమావేశానికి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న రాజమండ్రీ విమానాశ్రయం య్యొక్క విశిష్టత, పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యతా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వర్షాల కారణంగా, వరదల కారణంగా విమానాశ్రయం ఎటువంటి ఇబ్బందులు లెకుండా తక్షణ చర్యలు పై కమిటీ సమావేశం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తక్షణ చర్యలు, శాశ్వత పరిష్కారం దిశగా రెండు ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండు రోజుల్లోగా అందచేయాలని సమావేశం లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ఇరిగేషన్, ఎయిర్ పోర్ట్ అధారటి, ఆర్డీవో సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో సందర్శన చెయ్యాలని కలెక్టర్ పి . ప్రశాంతి ఆదేశించారు. విమానాశ్రయం నుంచి వొచ్చే వర్షపు నీటిని సరైన విధానం ప్రవహించేలా చర్యలు తీసుకోవలసి ఉందన్నారు. సామాజిక బాధ్యతా విధానంలో ప్రతిపాదిత పనులు ఎయిర్ పోర్ట్ ఆధారటీ ఆధ్వర్యంలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అందుకు సంబంధించి ప్రాజెక్ట్ నివేదిక వివరాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలియ చేసారు. బర్డ్ ఫ్లయింగ్ పై , ఎయిర్ పోర్టు, రన్ వే మార్గంలో కోతుల నియంత్రణ పై అటవీ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సిఫార్సులు చేస్తారన్నారు.

శానిటేషన్ పై పంచాయతి అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. విమానాశ్రయం చుట్టుపక్కల భవన నిర్మాణాలు, ఇతర కట్టడాలు విషయములో డివిజన్ , గ్రామ పంచాయతి లు అధికారులు ప్లాన్ లకు అనుగుణంగా నిర్మాణాలు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. నియమ ఉల్లంఘన వాటి విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో నిర్మాణాలు , ప్లాన్ అనుమతుల విషయంలో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించేలా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ల్యాండ్ ఎక్విజిషన్ (ఎల్ ఏ) లకి సంబందించి భూ సమస్యలు పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో రెవిన్యూ అధికారులు పరిశీలన చేసి నివేదిక అందచేయాలని, అందుకు అనుగుణంగా ప్రతిపాదన సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ కే. దినేష్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ అధారిటీ పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర్ రావు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఏ సి పి (అడ్మిన్) ఎస్ ఆర్ రాజశేఖర్ రాజు , జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే. వెంకటేశ్వర రావు, పంచాయతి అధికారులు , ఎయిర్ పోర్ట్, పోలీసు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సంక్షేమ హాస్టల్లో వసతులు మెరుగుపరచాలి

**– పిడిఎస్‌యు**




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వసతి గృహాలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసి హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలని సోమవారం ఏలేశ్వరంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సతీష్,జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో వసతి గృహాలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తూ,నాడు నేడు పథకంలో స్కూళ్లను, హాస్టల్ లను గాలికి వదిలేసిందని వారు విమర్శించారు. గత ప్రభుత్వంలో 8 నెలలు బిల్లులు సుమారు 160 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లుల వల్ల ఆయా హాస్టల్లో వార్డెన్లు వాళ్లకి వచ్చిన జీతాలతోఇబ్బందులు పడుతూ పిల్లలకు భోజనం, పారిశుద్ధ్య పనులు, మొదలగు సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ప్రస్తుతం పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వం ఆ పథకాలు, ఈ పథకాలు అని కాలయాపన చేయకుండా పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో ఉన్న పిల్లలకు కాస్మెటిక్ చార్జీలు, పుస్తకాలు, యూనిఫాం, మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా అధికంగా ఉందన్నా రు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం, ఆర్డీవో కార్యాలయ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరు అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఎ. చైత్ర వర్షిణి అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో ఎ.చైత్ర వర్షిణి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎ.చైత్ర వర్షిణి ప్రజల నుంచి వచ్చిన ఆరు అర్జీలను స్వీకరించారు. దివ్యాంగుల పింఛను, మంచినీటి కుళాయి, డ్రైనేజీ, శానిటేషన్, రేషన్ కార్డు తదితర అంశాలకు సంబంధిచి ఆరుగురు నుంచి అర్జీలను స్వీకరించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి దరఖాస్తు తాత్సారం చేయకుండా త్వరిత గతిన పరిష్కరిస్తా మన్నారు. –అర్జీలు ..రాజమండ్రి, మెయిన్ రోడ్డు, వంకాయల వారి వీధికి చెందిన బచ్చు రామకృష్ణ అనే వికలాంగుడు తనకు వికలాంగుల పింఛను ఇప్పించవలసిందిగా కోరుతూ, తనకు 2019 సం. నుండి ఆగిపోయిన రేషన్ కార్డు ను కూడా ఇప్పించ వలసిందిగా అర్జీలో కోరారన్నారు. రాజమండ్రి, వంకాయలవారి వీధికి చెందిన ఎం. నాగలక్ష్మి కృష్ణవేణి అనే దివ్యాంగురాలు తనకు దివ్యాంగులపెన్షన్ ఆగిపోయిందని, తిరిగి పునరుద్ధరించాల్సిందిగా ఆమె కోరారు. రాజమహేంద్రవరం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పి వెంకటేశ్వరరావు అనే ఇంటికి మంచినీటి సదుపాయం మరియు డ్రైనేజీ, శానిటేషన్ వసతులు కల్పించవలసిందిగా కోరారుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం,
16 జూలై 2024



## ప్రజాసమస్య పరిష్కార వేదికకు 10 ఫిర్యాదులు



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యపరిష్కార వేదిక కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పది ఫిర్యాదులు నమోదయ్యాయి. దొమ్మేరు గ్రామంలో సేకరించిన చెత్తను గ్రామ శివారు జాతీయ రహదారిపై వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదు చేశారు. కొవ్వడ కాలువ ముంపుతో దొమ్మేరు పంగిడి గ్రామాలలో వందల ఎకరాలు నీట మునిగాయని ఫిర్యాదు అందింది. ధర్మవరం గ్రామంలో డ్రైనేజీలు పూడికతో ధుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదు నమోదయింది. పలు వ్యక్తిగత సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ స్వీకరించారు.

## ప్రతిఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలి



అంబాజీపేట,మేజర్‌న్యూస్ : ప్రస్తుత వాతావరణంలో ప్రజలు రోగాల బారీన పడే ప్రమాదం ఉన్నందున ప్రతీఒక్కరూ ముందస్తుగా కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ముక్కామల వైద్యాధికారిణి ఎ.ఇంద్రావతి అన్నారు. ఇరుసుమండలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి ఇంద్రావతి మాట్లాడుతూ జలుబు, జ్వరం, దగ్గు, విరోచనాలు ఎక్కువగా ఉంటే వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలన్నారు. డయేరియా, డెంగ్యూ, మలేరియా జ్వరాలబారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- జిల్లాలో జూలై 18వ తేదీ నుండి ఆగస్టు 2 వ తేదీ వరకు లెప్రసి కేసు డిటెక్షన్ కాంపెయిన్ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నాం**
**- జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాను కుష్టు రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జూలై 18వ తేదీ నుండి ఆగస్టు 2 వ తేదీ వరకు లెప్రసి కేసు డిటెక్షన్ కాంపెయిన్ ఇంటింటి సర్వే సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి వైద్యాధికారులు, జిల్లా అధికారులతో కలిసి జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 18వ తేదీ నుంచి ఆగస్టు రెండవ తేదీ వరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ఇంటింటికి సర్వే క్రింద లెప్రసి కేసుడిటెక్షన్‌కాంపెయిన్‌నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో వచ్చిన కోవిడ్ వైరస్ కారణంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిందని, దీనితోపాటు కొన్ని వైరస్ లు కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఈ వ్యాధి పట్ల ఎటువంటి అనుమానాలు సందేహాలు ఉన్న వెంటనే వైద్యులు సంప్రదించి తొలి దశలోనే వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నిర్మూలించవచ్చునన్నారు.



కుష్టి వ్యాధి పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయవద్దని, వ్యాధి తీవ్రత పెరిగితే వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నమవుతాయన్నారు. కావున కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగాప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించే విధంగా ఆరోగ్యశాఖ అధికారులతో పాటు సమన్వయ జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా వైద్యకారి డా. కే.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, యు పి హెచ్ ల వైద్యులు వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిని నియంత్రించే విధంగా సస్పెక్ట్ కేసులను సర్వేని సక్సెస్ చేయమని కోరారు. జిల్లా అదనపు వైద్యాధికారి డా . ఎన్ . వసుంధర మాట్లాడుతూ జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీలో ఈ నెల 18 నుంచి వచ్చే నెల 2వ తారీఖు వరకు 1308 టీములు ఆశ వర్కర్లు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఎల్సిడిసి సర్వేలు కన్నా మెరుగైన విధంగా సర్వే చేసి ఎక్కువ కేసులు వచ్చే విధంగా పీహెచ్ సి యు పి హెచ్ సి వైద్యాధికారులు ప్రజలకు అవగాహనతో పాటు వైద్య సేవలందించాలన్నారు. జిల్లాలో కుష్టు వ్యాధి పూర్తి నిర్మూలనకు జిల్లా యంత్రంగా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

-కుష్టు వ్యాధి లక్షణాలు..చర్మంపై స్పర్శలేని, నొప్పి లేదా దురద లేని మచ్చలు.. చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు.. చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు..కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం..కనుబొమ్మల మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం..నొప్పిగాఉన్న నరములు చేతులు, పాదాలు,నరాలయందు తిమ్మిర్లు కలిగి ఉండడం..చేతులు, పాదాలయందు నొప్పి తెలియని గాయాలు లేదా పుండ్లు కలిగి ఉండడం...చేతివేళ్ళు, కాలివేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం..చల్లనిలేదావేడి వస్తువులు గుర్తించలేక పోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం వంటి లక్షణాలతో కృషి వ్యాధి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే దినేష్ కుమార్, డిఆర్ఓ జీ నర్సింహులు, డి ఎం హెచ్ ఓ డా. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో, డా. ఎన్ వసుంధర, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసైనికులు ఉద్దేశించి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జన సైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఇది కేవలం సభ్యత్వం నమోదు మాత్రమే కాదని ఒక పేద వాని కుటుంబాన్ని ఆదుకునే భరోసా కార్యక్రమం అన్నారు. 500 రూపాయలు మనము సభ్యత్వ నమోదు ఇస్తే దానికి పవన్ కళ్యాణ్ గారు 1500 జోడించి ఒక వ్యక్తికి ?2,000 సభ్యత్వం ఇన్సూరెన్స్ కట్టడం జరుగుతుందన్నారు.దురదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏదైనా జరగరానిది జరిగితే.. ఈ యొక్క సభ్యత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

## నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 24 అర్జీలు స్వీకరణ

**- మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జిదారుని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి అన్నారు. సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి నగరపాలక నగరపాలక సంస్థ కమీషనర్ తరపున మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి 24 అర్జీలను స్వీకరించామన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జరిగిందన్నారు.

-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు: వితంతు పెన్షన్, డ్రైనేజి, మురుగు నీరు,ఇంటి పన్ను, వీధిలైట్స్, స్పీడ్ బ్రేకర్ లు తదితర సమస్యలు పై అర్జీ దారుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు.ఈ రోజు వచ్చిన అర్జీలు...రాజమహేంద్రవరం లలిత నగర్‌కి చెందిన కె.అరుణకుమారి తన భర్త చనిపోయి సంవత్సరకాలం అయినప్పటికీ తనకు ఇంతవరకు వితంతు పింఛను రాలేదని సాధ్యమైనంత త్వరగా ఇప్పించవలసిందిగా అర్జీ ద్వారా కోరారు. రాజమహేంద్రవరం దేవి చౌక్ కు చెందిన మహమ్మద్ జహీరాబాద్ అనే ముస్లిం యువత తన భర్త చనిపోయి మూడు సంవత్సరాలు గడిచిన ఇంకా తనకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని తనకు వితంతు పించను మంజూరు చేయవలసిందిగా కోరారు. రాజమహేంద్రవరం శంభు నగర్ రైతు బజారు రాముల వారి వీధి మెయిన్ రోడ్డు నందు వాహనాలు రద్దీగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు తిరుగుతున్నందున అక్కడ స్పీడ్ బ్రేకర్స్ వేయవలసిందిగా వారు అర్జీలో కోరడం జరిగింది. రాజమహేంద్రవరం కు చెందిన వై. వీరభద్రరావు తాను ఇంటి పన్ను చెల్లించేందుకుగాను డిమాండ్ నోటీసు కొరకు విన్నపము. రాజమహేంద్రవరానికి చెందిన డి. రత్నకుమారి తన పేరుతో ఉన్న ఇంటి పన్ను పొరపాటున వేరే వారి పేరు మీదకు మార్పు అయినందున దీనిని తిరిగి తన పేరుతో మార్పు చేయవలసిందిగా కోరారు. రాజమహేంద్రవరానికి చెందిన ఎం. వాణిశ్రీ తనకు ఇళ్ల స్థలం ఇప్పించవలసిందిగా దరఖాస్తులు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సూపరెంటెంట్ ఇంజనీర్ జి.పాండురంగారావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్. ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంగన్వాడి భవనం



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకుల వారిపాలెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ నెంబర్ 6 పాఠశాలకు సంబంధించిన అంగన్వాడి బిల్డింగ్ గత రెండు సంవత్సరాలుగా నత్తనడకను తలపించేలా నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం అంగన్వాడి స్కూల్ కి వచ్చే పిల్లలు ఈ ఆవరణలో ఉన్న చిన్న గదిలో కాలక్షేపం వెలదీస్తున్నారు. అసలే వర్షాకాలం కావడం ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఏర్పడటంతో నల్లాకులవారిపాలెం గ్రామ సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూలు ఆవరణలో కలుపు మందు పిచికారీ చేయించి కలుపు నివారణ చేయటంతో ఆమాత్రం అయినా అంగన్వాడి స్కూల్లో పిల్లలు కూర్చోగలుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్వాడీ స్కూల్ బిల్డింగును వెంటనే కంప్లీట్ చేసి స్కూలుకు వచ్చే పిల్లలకు ఇబ్బందులు లేకుండా పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపే తల్లిదండ్రులకు ధైర్యంగా నింపే విధంగా తగు చర్యలు తీసుకోవాలనిఅంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు. అంగన్వాడి స్కూల్ కి కావాల్సిన కుర్చీలు, వాటర్ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్, వంటి పరికరాలన్నీ వచ్చేసాయని బిల్డింగ్ తయారవుటమే తరువాయి అంగన్వాడి స్కూల్‌కి వచ్చే విద్యార్థుల సంఖ్య కూడాపెరుగుతుందని విద్యార్థులతల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాశ్చానగరంలో దారుణం - సిఆర్‌పిఫ్ పోలీస్ కిరాతకం

**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం పాశ్చానగరం గ్రామంలో రెండు నెలలు పసిబాబుని పీక నులిమి చంపిన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్. ఈ కిరాతక ఘటనతో గ్రామస్తులు నివ్వెరపోయారు. సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ చలపాటి బాలాజీ ఏలూరు కోర్టుకు వాయిదాకి వచ్చి అక్కడ భార్యను, మామని చితకబాది తిరిగి పాశ్చానగరం అత్తగారి ఇంటికి వచ్చి మరదలను,అత్తని కొట్టి మరదలి 2 నెలల పసిబాబును పీక నులిమి చంపిన వైనం సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్. అనంతరం బాలాజీకి గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి బాబు మృతదేహం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ధర్మాజీ గూడెం పోలీసులు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్‌పి



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు కలెక్టరేట్‌లోని సోమవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వికి పూల మొక్కను అందించి మర్యాదా్పూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్.

## చిరస్మరణీయులు,ఆత్మీయులు జిజ్జువరపు జయరాజు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులుజిజ్జువరపు జయరాజు 54వ జయంతి సందర్భంగా ఏలూరు, ఆర్.ఆర్.పేట సమితి కార్యాలయంలో కేక్ కట్ చేసి, వృద్ధ మహిళలకు, వితంతువు లకు చీరలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జిజ్జువరపు ప్రతాప్ కుమార్ నిర్వహణలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం జిజ్జివరపు జయరాజు సేవలను గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో నెర్సు రామారావు , మాత్రపు లోకేష్ , జుంజూమ్ మోజేష్, జగన్,రఘు ,లోకేశ్వర్ రావు , దుర్గారావు, జగ్గారావు,శ్రీను, రమణ,ఎస్.కె.ఫాతిమా,జె.భాను ప్రకాష్, జె.విజయ్ ప్రకాష్, మరియరాజు,యోహాను జయరాజు అభిమా నులు, డి.హెచ్.పి.ఎస్ కార్యకర్తలు నివాళులు అర్పించారు.

# అర్హులందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ

**- జిల్లా నూతన కలెక్టర్ దినేష్ కుమార్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎయస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులతో జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, పోలవరం స్పెషల్ కలెక్టర్ సరళ వందనం సమావేశం నిర్వహించారు. ముందుగా పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. ముంపు బాధితులకు లాండ్ లాండ్, డి పట్టాలకు నష్టపరిహారం, ఆర్ & ఆర్ కాలనీలలో బాత్‌రూములు ఏర్పాటు చేయాలని, 18 సంవత్సరాల నుండి వారికి ఆర్ & ఆర్ ప్యాకేజీ అమలు తదితర సమస్యలు కలెక్టర్ దృష్టికి ముంపు బాధితులు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన పోలవరం ముంపు బాధితులకు ఆర్ & ఆర్ ప్యాకేజీ అమలు చేయుటకు గ్రామాలవారీగా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో 44 గ్రామాలు పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురవడం జరిగిందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. గిరిజనేతరులకు ఆర్ & ఆర్ ప్యాకేజీ చాలావరకు అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ల్యాండ్ టు ల్యాండ్ సమస్యలు కూడా పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆర్ & ఆర్ కాలనీలకు పంచాయతీలుగా తీర్చిదిద్దాలని తన దృష్టికి కొంతమంది తీసుకురావడం జరిగిందని పంచాయతీలుగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. డి పట్టాలకు ప్యాకేజీ అమలు చేయమని బాధితులు కోరడం జరిగిందని ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్ & ఆర్ ప్యాకేజీ సమస్యలు ఇకనుండి ఇక్కడే పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యస్‌డిసి లు అంబేద్కర్, మమ్మీ, తాసిల్దారులు చలపతిరావు, సులోచన, డిప్యూటీ తాసిల్దారులు కుమారి, కృష్ణశాస్త్రి, ప్రజ్ఞ, చిరంజీవి, త్రిమూర్తులు, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులు పాల్గొన్నారు.

## సమిశ్రగూడెంలో యుద్ధ ప్రాతిపదికన మురుగు కాలువ పూడికతీత పనులు చేపట్టిన అధికారులు

**- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని ప్రజలకు అందించాలి**
**- గ్రామాల్లో డ్రైనేజీ ద్వారా మురుగనీరుపారుదల, మెరుగైన శానిటేషన్ లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలి**
**- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గంలో మురుగు నీరు నిల్వ వంటి సమస్య లేకుండా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి పటిష్టవంతం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి కందుల దుర్గేష్ వెలగపూడి కార్యాలయం నుంచి సోమవారం తెలియజేస్తూ... నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామంలో ఈనెల 12వ తేదీన ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా పర్యటించడం జరిగిందని, ఆ పర్యటనలో ప్రజలు లేవనెత్తిన డ్రైనేజి మురుగునీరుపారుదల, శానిటేషన్ వంటి పలు సమస్యలు తన దృష్టికి తేవడమే కాకుండా తాను స్వయంగా చూడడం జరిగిందని, ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నిడదవోలు మండలం సమిశ్రగూడెం మురుగునీరు దిగు ప్రాంతాలకు పాడుదలయ్యేలా డ్రైనేజీ పూడికను తీయించి డ్రైన్ పారుదల అయ్యేలా పర్యవేక్షించాలని మండల అభివృద్ధి అధికారికి మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలు జారీ చేశారు.

ఆ దిశగా నేడు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సమిశ్రగూడెంలో గత ప్రభుత్వంలో డ్రైనేజీ పనులు చేపట్టారని అయితే మురుగు నీటిలో పూడికతీతల్లేనందున మురుగునీరు రోడ్లపై కొచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. మురుగు కాలువ ప్రక్షాళన చేసి పునర్నిర్మాణానికి గాను రు. 60 లక్షల రూపాయలు అవుతుందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందిస్తూ వెంటనే పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన మురుగు నీటి కాలువ పూడిక తీయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఆ దిశగా నేడు పూర్తిస్థాయిలో డ్రైనేజీ పూడిక తీత పనులు వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం డ్రైనేజీ ఎత్తు పెంచకుండా రహదారి నిర్మించడం వలన డ్రైనేజీ పూడి పోయిందని తన దృష్టికి తెచ్చారని, ఈ డ్రైనేజీతో పాటు నిడదవోలు నియోజకవర్గం ప్రతి గ్రామంలో మురుగునీరు సక్రమంగా పారుదలయ్యేలా డ్రైనేజీ వ్యవస్థ పటిష్టవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున డయేరియా, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పూర్తిస్థాయి మెరుగైన శానిటేషన్ చేపట్టాలన్నారు. శుద్ధి చేసిన త్రాగునీటిని ప్రజలకు అందించడంతోపాటు త్రాగునీటి శాంపిల్స్ తీసి పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి డయేరియా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అవసరమైన వారికి మందులు అందించే విధంగా సమన్వయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## గ్రామాల్లో పలు సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టరుకు వినతి పత్రం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ కు గ్రామ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. రంపచోడవరం ఐటీడి ఏలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలోఅల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని రాజవొమ్మంగి మండల సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి,, సవిరాల చంద్రుడు, తొంటా ఆదినారాయణకలిసి పలు సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగింది. 1) జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జడ్డంగి లోభవనాలు కోల్పోయిన కొంతమందికి నష్టపరిహారం చెల్లించకపోవడంపై అలానే జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారివిస్తరణలో కోల్పోయిన దేవాలయంలు(1 ఆంజనేయ స్వామి గుడి 2 రామాలయం 3 ఏడులమ్మ తల్లి గుడి) ఆర్వో ప్లాంట్ పరిహారం కోసం గ్రామ సర్పంచ్ కె.మురళీకృష్ణ,కో ఆప్షన్ సభ్యులు అడపా కామేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు జడ్డంగి గ్రామంలో రెండు మూడు రోజుల్లో సబ్ కలెక్టర్ తో గ్రామ సభ ఏర్పాటు చేసిసమస్యల పరిష్కరించమని తెలియపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారన్నారు. 2)తంటికొండ పంచాయితీ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి జాతీయ రహదారిలో కోల్పోయిన భవనాలు కొరకు అలాగే కలవట్లు, డ్రైన్ లు కొరకు రహదారి విస్తరణలో కోల్పోయిన ప్రభుత్వ చేతు పంపుల కొరకు అర్జీలు ఇవ్వడం జరిగింది 3) గడువకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు దోనలపాలెం నుండి గొబ్బిలం మడుగు వరకు 1100 మీటర్ల ఆగిపోయిన రోడ్డు మంజూరు చేయాలని, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలనివినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. మారేడుబాక సర్పంచ్ ఆదిరాజు పంచాయతీలో పలు సమస్యలపై అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందన్నారు.కలెక్టర్ గారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టిని సత్కరించిన పవన్ కళ్యాణ్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్రంలో ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ శాసనసభ్యులను జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సత్కరించారు.
అందులో భాగంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులుగా ఎన్నికైన బొలిశెట్టి శ్రీనివాసులును పవన్ కళ్యాణ్ సన్మానించారు.

### చించినాడ వద్ద గోదావరిలో దూకి యువకుడు ఆత్మహత్య

**యలమంచిలి,మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం చించినాడ గ్రామం గోదావరి నదిలో శనివారం అర్ధరాత్రి రవి తేజ అనే యువకుడు గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, సోమవారం ఉదయం గోదావరి నది ఒడ్డున శవమై తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు శవపంచనామా నిర్వహించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియల్సివుందని పోలీసులు చెప్పారు, ఈ కేసును ఎస్ఐ దార్యప్తు ప్రారంభించినట్టు తెలిపారు.